# బిజెపిని ఓడించండి.. సిపిఎంను గెలిపించండి

## పోరాడే నాయకుడు యండి.జహంగీర్‌కు ఓటెయ్యండి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు




సూర్యాపేట/అర్వపల్లి : ఏప్రిల్10 (వాయిస్ టుడే ప్రతినిధి.) ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతూ, దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి యండి. జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి నిత్యవసర ధరలు సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితిలో లేరని రోజుకు ఆకలి దారిద్రం పెరిగిపోతుందని ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు. దీనితో రైతులు గ్రామాలలో వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. మరో పక్క ప్రశ్నించు వారిని ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒకటై ఓడించాలని దేశంలో సిపిఎంను గెలిపించాలని ప్రజలను కోరినారు. బోనగిరి పార్లమెంటు పోటీ చేసిన కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు విలువలు లేవని వారు ఏనాడు కూడా ప్రజల పక్షాన పోరాటాలుచేయలేదని ఆరోపించారు. ప్రధానంగా వారి ఆస్తులను కాపాడుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులను వెదజల్లి గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీగా అనేక ఉద్యమాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధితో పాటు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు.సాగు, తాగునీరు, విద్య,వైద్యఒ, ఉపాధి, మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ధర్నాలు పికటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలకు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నానని అన్నారు.అన్ని రంగాల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రజల పక్షాన ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన పోరాడి తనను గెలిపించాలని జహంగీర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ విస్తృత సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మిఅధ్యక్షతన వహించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావుమట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చెరుకు ఏకలక్ష్మి, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులుకోటరమేష్,జగదీష్,పిట్టల రవి,భూపతివెంకటేశ్వర్లు,సోమన్న,మధు,సిపిఎం అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుబుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ దంపతుల కృషితో కోదాడ నియోజకవర్గంలో లక్షకు పైగా మెజారిటీ ఖాయం

### టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్

కోదాడ /నడిగూడెం: ఏప్రిల్ 10(వాయిస్ టుడే ప్రతినిధి) మే 13న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్షకు పైగా మెజారిటీ సాధించడం ఖాయమని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే ఎల్ ఎన్ ప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల పాలనలోనే కోదాడ నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్లకు, రహదారుల అభివృద్ధికి,కోదాడలో 100 పడకల ఆసుపత్రి కొరకు బారి స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. వారి చేపట్టే అభివృద్ధి పనుల వలన కోదాడ నియోజకవర్గంలో నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి లక్షకి పైగా మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. తుక్కుగూడలో రాహుల్ గాంధీ విడుదల చేసిన ఐదు న్యాయ గ్యారెంటీలను ప్రజలు ఎంతో విశ్వసిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీ అని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.విలేకరుల సమావేశంలో జడ్పీటిసి బాణాల కవిత నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివలింగం, శ్రీరంగాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయ రామారావు, అల్లు ప్రసాద్, కాసాని వెంకటనారాయణ, సత్యనారాయణ, పిచ్చయ్య, మంగయ్య, రాజు, పరమేశు తదితరులు పాల్గొన్నారు..



## జహీరాబాద్ లో వార్ వన్ సైడే..

**–అధికార పార్టీ ఎన్ని మాటలు చెప్పినా మోది వైపే ప్రజలు చూపు....**

**– కామారెడ్డి లో లక్షా 20వేలకి మించి ఓట్లు బీజేపీ కి ఖాయం..**

**బిబిపాటిల్ ముచ్చటగా మూడో సారి ఎంపీ ....**

**– కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి...**

**– ఈ సారి బీజేపీకి 400 సీట్లు ఖాయం అందులో జహీరాబాద్ సీటు కూడా ఉండాలి**

**– బీజేపీ జహీరాబాద్ అభ్యర్థి పాటిల్..**

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్10 (వాయిస్ టుడే) కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు లక్ష్మీదేవి గార్డెన్ నుండి రాజారెడ్డి గార్డెన్స్ వరకు పట్టణ నలుమూలల నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామారెడ్డి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట్ రమణ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికలు వార్ వన్ సైడే అని అందరూ బీజేపీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ ల పేరిట కుట్రలు పన్నుతోందని, ఎన్ని మాటలు చెప్పినా మోది వైపే ప్రజలు చూస్తున్నారని ప్రజలు అని అన్నారు. BRS నియతృత్వాన్ని ప్రజలు ఇంకా మరవలేదని అన్నారు. కామారెడ్డి లో లక్షా 20వేలకి మించి ఓట్లు బీజేపీ కి ఖాయంఅని బిబి పాటిల్ ముచ్చట గా మూడో సారి ఎంపిఅవుతారని జోస్యం చెప్పారు. జహీరాబాద్ ఎంపి బి బి పాటిల్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో బీజేపీ పార్టీ బలంగా ఉందని, ప్రతి కార్యకర్త తన బూత్ లో 50 శాతం ఓట్లు సాధించెందుకు లక్ష్యంగా పెట్టుకోవాలనీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అండ ఉంటే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి వివరించాలని అన్నారు. ఈ సారి బీజేపీకి 400 సీట్లు ఖాయం అని, అందులో జహీరాబాద్ సీటు కూడా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ చెరువు కట్ట పైన నాసిరకం పనులు






మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే ప్రతినిధి :- శిధిలావస్థలో సిమెంట్ గోడ మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పైన ప్రమాదకరంగా మారిన పరిస్థితి, ల పట్టణంలో పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ పేరుతో కోట్లాది నిధులతో జరిగిన పనులన్నీ నాసిరకంగా కనిపిస్తున్నాయి. చెరువుకట్టకు కొత్త అందాల పేరుతో ఓవైపు ఇరిగేషన్ అధికారులు, మరోవైపు కాంట్రాక్టర్లు కలిసి నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకున్నారు. చేసిన పనులే సరిగ్గా లేవంటే ఇంకా సుందరీకరణ పేరుతో మరిన్ని నిధుల మంజూరు కోసం నాయకులు ప్రయత్నిస్తున్నారు. చెరువు కట్ట పైన సిమెంటు నిర్మాణం పనులు పగుల్లతో పనుల తీరును వెక్కిరిస్తున్నాయి. వీరాంజనేయ స్వామి గుడి దగ్గరున్న మెట్ల వద్ద సిమెంటు గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. ఐరన్ రాడ్లతో పటిష్టంగా కట్టాల్సిన గోడలను సిమెంటు, కంకరరాళ్ళతో కలిపి వేయడం వల్ల కుంగిపోయి గోడలు బీటలు వారి కూలిపోయే స్థితికి చేరుకుంది. గోడ దగ్గర మట్టి కుంగిపోయింది వీరాంజనేయస్వామి గుడికి వచ్చే భక్తులు ఈ శిధిలావస్థలో ఉన్న గోడతో ప్రాణ సంకటంగ మారింది. హనుమాన్ మాలను ధరించిన స్వాములు ఇక్కడనే ఉంటుండడం వల్ల చెరువులోకి దిగే సమయంలో కాలుజారి ప్రమాదానికి గురయ్యే పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. అధికారులు తక్షణమే స్పందించి బీటలివారి ప్రమాదకరంగా మారిన సిమెంటు గోడ పరిస్థితులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అలాగే నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని తూప్రాన్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## గ్రామాల్లో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### చిన్నం బావి చౌరస్తా లో ప్రజలతో మమేకమైన మంత్రి జూపల్లి

వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు ఉన్న సందర్భంగా లిరాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు లి చిన్నం బావి మండల చౌరస్తా లో మండల నాయకులు,ప్రజలతో మమేకమై త్రాగునీటి సమస్యలపై వారితో చర్చించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటీ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహకారం ఉంటుందని మంత్రి జూపల్లి తెలియజేశారు. అదే విధంగా పెద్దదగడ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న వృషభ రాజుల బండలాగుడి పోటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు.గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇలాంటి పోటీలు జరగాలని,గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉంటూ పోటీలు విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల,పెద్ద దగడ గ్రామ ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్కేపీ సి.హెచ్.పి నీ సందర్శించిన జి.ఎం మనోహర్

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 10 (వాయిస్ టుడే) వేసవికాలంలో కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మందమర్రి ఏరియా జి.ఎం మనోహర్ అన్నారు.బుధవారం రామకృష్ణాపూర్ ఆర్కెపి సి హెచ్ పి నీ ఆయన సందర్శించారు. కార్మికులకు పలు సూచనలు సలహాలు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ నుంచి ఉపశమనం కోసం చలువ పందిళ్లు వేసుకోవాలని, కార్మికులందరూ రక్షణతో పని చేయాలని,రక్షణ సూత్రాలని తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ పి జిఎం బాలాజీ భగవతి, ఎస్.ఈ చంద్రమౌళి, ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, సూపర్వైజర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బీఆర్ ఎస్ పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు



పాలేరు, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే) : రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సోదరతత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్-ఉల్-ఫితార్ పర్వదిన వేడుకలను కుటుంబసభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆకాంక్షించారు. అల్లా దీవెనలతో ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.ల

# సౌమ్యుడు వంశీ చందర్ రెడ్డిని గెలిపించండి...

## ప్రజలను కోరిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు





మక్తల్ ఏప్రిల్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: గద్వాల్ రాజకీయం మఖ్తల్ ప్రాంతానికి రావద్దని, సౌమ్యుడు, మంచివాడు అయిన చల్లా వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మఖ్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాలులో జరిగిన మండల స్థాయి, టౌన్ కాంగ్రెస్ సమావేశంలో మాజీ ఎంపీ, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి గద్వాల ప్రాంత ప్రజల అభీష్టానికి అనుగుణంగా దొరసాని అని సంబోధించారని, నూటికి నూరుపాళ్ళు డీకే అరుణ దొరసాని యేనని అన్నారు. అహంకారపూరితమని, బడుగు బలహీన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. మక్తల్, గద్వాల నియోజకవర్గాలలో కాంగ్రెస్ తరపున బీసీ అభ్యర్థులు నిలబడగా.. వారిని ఓడించేందుకు సొంత బిజెపి పార్టీకి డీకే అరుణ వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఎంపీ గా డీకే అరుణ గెలిస్తే... ఈ ప్రాంతంలో తిరిగి కల్తీకల్లు, కల్తీసారా వ్యాపారం జోరందుకుంటుందని, ఇష్ట రాజ్యంగా కాంట్రాక్టర్ల వ్యవస్థ గా మారుతుందని విమర్శించారు. మక్తల్ ప్రాంతానికి డీకే అరుణ అదనంగా ఒక్క ప్రాజెక్టు గానీ తీసుకొస్తే తాను పోటీ నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. కాంగ్రెస్ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభించామని, దానిని తన ఘనతగా చెప్పుకుంటున్న డీకే అరుణ... మరి మంత్రిగా ఉండి విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి కు జాతీయ హెూదా ఎందుకు పెట్టించలేకపోయిందని, దాన్ని తన వైఫల్యం గా ఎందుకు చెప్పుకోలేకపోతుందని విమర్శించారు. బిజెపి కాస్త కూస్తో ఉందని అనుకుంటున్న మక్తల్, నారయణపేట నియోజకవర్గాల్లోనే భారీ మెజారిటీ కాంగ్రెస్ పార్టీ సాధించబోతుందని జోస్యం చెప్పారు. మరి మిగతా నియోజవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్లీప్ చేయబోతుందని అన్నారు. ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గతంలో టిడిపి నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు చిట్టెం నర్సిరెడ్డి స్వయంగా గద్వాల్ రాజకీయాలను మక్తల్ ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించే ప్రసక్తి లేదని చెప్పారని కాంగ్రెస్ నేతలు గుర్తు చేసుకున్నారు. డీకే అరుణ గెలిస్తే చిట్టెం నర్సిరెడ్డి ఆత్మ క్షోభిస్తుందని అన్నారు. నియోజవర్గంలోని 284 పోలింగ్ బూత్ లలో కాంగ్రెస్ కార్యకర్తలు రాబోయే నెల రోజులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో పదిమంది కార్యకర్తలతో కమిటీ వేసినట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నుంచి మాధ్వార్ ఎంపీటీసీ, గుడిగండ్ల, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్, మిథున్ రెడ్డి, లక్ష్మారెడ్డి , మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, కొల్ల వెంకటేష్, కట్టా సురేష్ గుప్తా, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, చంద్రకాంత్ గౌడ్, కావాలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, నూరుద్దీన్, ఫయాజ్ , రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.